

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వృత్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం



వరంగల్

బుధవారం 18 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం


# నూతన కళాశాలను ప్రారంభించిన సీతక్క

- విద్యార్థి దశనుండే సేవాభావం కలిగి ఉండాలి.
- ప్రజాపాలన అంటే ప్రజలకు రాజ్యం వచ్చినట్లు.
- విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి.





**సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాష్ట్రంలో ప్రజా పాలన జరుగుతున్నదంటే ప్రజలకు రాజ్యం వచ్చినట్లేనని, విద్యార్థినీ,విద్యార్థులు చిన్నప్పటి నుండే సేవాభావం కలిగి ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమశాఖా మంత్రి ధనసరి.అనసూయ (సీతక్క)అన్నారు.మంగళవారం వెంకటాపురం మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మహబూబాబాద్ ఎంపీ పోరిక. బలరాంనాయక్,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం.వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ..రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందంటే గ్రామస్థాయి నుండి అభివృద్ధి జరగాలని,అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందినట్లు అవుతుందని అన్నారు.పిల్లలు పరిసరాల పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని, ముందస్తు రానున్న ముప్పును ముందుగానే గ్రహించి ప్రపంచానికి తెలియజేయాలని సూచించారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి పిల్లలు తమ తెలివితేటలతో ముందుకు సాగాలని,నేను విద్యార్థి దశలో ఉన్నప్పుడు 1986లో వరదలు వచ్చి అనేకమంది సర్వం కోల్పోయిన సందర్భంలో నేను సైతం జోలే పట్టి వరద బాధితులను ఆదుకున్నానని, అదే పరిస్థితి తిరిగి 2022 సంవత్సరంలో వరదలు వచ్చిన సందర్భంలో ఎమ్మెల్యేగా ఉండి దాతల సహాయంతో వరద బాధితులనుఆదుకున్నానని అన్నారు.అటవీ ప్రాంతాల్లోని విద్యార్థినీ,విద్యార్థులకు నాణ్యమైన బోధన నూతన పరిజ్ఞాన విషయాలు తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని,ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాకరం ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు.

- మిగతా2లో

# విద్యార్థుల పశువులా....

-ప్రజాపాలన అంటూనే పసిపిల్లలను ఒకే వాహనంలో ఎక్కించి బంధులదొడ్డికి పంపినట్టు పంపడమా....?

-కస్తూర్బా పాఠశాల టీచర్ల అమానుష చర్యలు....!



**ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**

నైజాం నవాబు నుండి తెలంగాణ విముక్తి చెందిన దినంగా సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినంగా ఒకరు, భారత దేశంలో విలీనం కాబట్టి విలీన దినం అని ఒకరు, విమోచన దినం అని ఇంకోకరు అంటుండగా ప్రజాప్రభుత్వం ఏర్పడింది కాబట్టి ప్రజాపాలన దినం అంటూ రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంటే మహబూబాబాద్ జిల్లాలో మాత్రం ప్రజాపాలనకు తీసుకెళ్లడానికి విద్యార్థులను పశువుల కంటే దారుణంగా ఒకే డిసిమ్ వాహనంలో పశువులను కుక్కినట్టు కుక్కి ప్రజాపాలన వేడుకలకు తీసుకెళ్లిన కస్తూర్బా టీచర్లు.ప్రజాపాలన వేడుకల కోసం విద్యార్థినులను ఇబ్బందులు పెట్టిన కస్తూర్బా టీచర్లను వారిని ఆ చర్యలకు ఉసిగొల్పిన పై స్థాయి అధికారులను వెంటనే విధులనుండి తొలగించాలని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.మహబూబాబాద్ జిల్లాలో ప్రజాపాలన వేడుకల కోసం సుమారు 200 మంది విద్యార్థినులను డీసీఎం వాహనంలో కలెక్టరేట్ కార్యాలయానికి తీసుకెళ్లిన కస్తూర్బా టీచర్లు.డీసీఎం వాహనంలో పశువులను కుక్కినట్టు విద్యార్థినులను కుక్కి తీసుకెళ్తుండగా మీడియా కంట పడిన వాహనం.మీడియా కంట పడటంతో విద్యార్థులను డీసీఎం వాహనం నుండి దింపి తిరుగు పాఠశాలలకు తీసుకెళ్లిన కస్తూర్బా టీచర్లు.. టీచర్ల తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ప్రజాపాలన దినమా...? పిల్లల పాలిట శాపపు దినమా ..?అంటున్నారు ప్రజాసంఘాల నాయకులు ఉద్యమ కారులు..

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు





-విశ్వకర్మ సేవాసమితి ఆధ్వర్యంలో మహాఅన్నదానం

**తొర్రూరు, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

తొర్రూరుమండల కేంద్రంలోని హరిపిరాల రోడ్డులో విశ్వకర్మ సేవా సమితి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో , ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ సేవాసమితి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో సుమారు 800 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వకర్మ సేవాసమితి పతాకాన్ని మడుపు రాఘవాచారి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వకర్మ సేవా సమితి నాయకులు మాట్లాడుతూ సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా గుర్తించి కార్మిక దినంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. నిరుపేద విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు కోరారు. చేతి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పరిమితుల అందించి చేత నివ్వాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు .ఈ కార్యక్ర మంలో విశ్వకర్మ సేవా సమితి తొర్రూరు శాఖ నాయకులు గజ్జల ఉపేంద్ర చారి, కల్లూరి శరత్ బాబు, తుమ్మనపల్లి నాగన్న , మారోజు సోమేశ్వర చారి , పెండోట సంతోష్ , ఆకారపు నవీన్ , గజ్జల శ్రీను, తాడూరి ఆదిత్య , పెద్దోజు ప్రణయ్ ,తంగళ్ళపల్లి శోభన్ బాబు, దాస రోజు రమేష్ , వంగల సోమేశ్వర్, తుమ్మలపల్లి సాయి బ్రహ్మం , ఆకారపు హరి, బోగోజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులు

-బీజేపీ ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో సంబంధంలేదు

-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్



**తొర్రూరు, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి ) :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని, తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం తోరూర్ మండలంలో కంటయపాలెం గుర్తురు అమ్మపురం గోపాలగిరి గ్రామాలలో అమరవీరుల స్తూపాల కు పుష్పాంజలి ఘటించి సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ వారోత్సవాలను ముగింపు సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ సిపిఎం తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు మాట్లాడుతూ, భూస్వాములు, రజాకార్ల వెట్టిచాకిరీ నీ ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యం తో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైన దని అన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని వారికి సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాటం ద్వారా 3 వేల గ్రామ ల లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయి అని వారు తెలిపారు.ఆ పోరాటంలో,దొడ్డి కొమరయ్య షోయబుల్లాఖాన్, పి.సుందరయ్య,ముగ్ధుమ్ మోహిఉద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి వారు వీరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక,కులవివక్ష కు వ్యతిరేకంగా ఆ పోరాటం నేర్పిన అనుభవాలతో నేటి ప్రజలు దేశ సంపదలో సమాన వాటా కొరకు కుల,మతాలకు అతీతంగా,కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాడాలని సూచించారు. ఆనాటి పోరాటం తో ఏమాత్రం సంబంధం లేని నే టీ బిజేపీ, ఆర్ ఎస్ ఎస్ సంస్థలు ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 వతేదీ వరకు వాడవాడలా ఈ వాస్తవాలు చెప్పాలని,ఆనాటి సామాన్య ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఈ నాటి యువతకు తెలియజెప్పాలని కోరారు. నాటి పోరాట ఫలితంగానే తెలంగాణలో ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు కేంద్రంలో బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చరిత్రను వక్రీకరిస్తూ రెండు సినిమాలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి ఎలక్షన్లలో ఓటర్లను దండుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 చరిత్రలో ఏం జరిగింది దాని ప్రాధాన్యత ఏమిటి ఎందుకు ఇంత వివాదాస్పదమవుతుందో ఇవన్నీ లోతుగా పరిశీలించాలని బిజెపి ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతూనే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 కు వారసులు కమ్యూనిస్టులేనని సాయుధ పోరాటం లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆ నెరవేర్చే బాధ్యత ఈ తరం పై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మా సిపిఎం పార్టీ తోరూర్ మండల నాయకులు , డోనక దర్గయ్య, మర్కా సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, ఉమగాని యాకయ్య, కొత్త వెంకట్రెడ్డి శంకరాచారి, ధరావత్ యాకన్న, సతీష్, ప్రమీల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కళాశాలను ప్రారంభించిన సీతక్క

-మొదటిపేజీ తరువాయి

అటవీ ప్రాంతాల్లోని విద్యార్థినీ,విద్యార్థులకు నాణ్యమైన బోధన నూతన పరిజ్ఞాన విషయాలు తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని,ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాకరం ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు కంప్యూటర్లు ఇతర విద్య పరికరాలు అందించడం కోసం సిఆర్ఎస్ ఫండ్ నిధులు కేటాయించడం జరుగుతుందని,ఇదే సమయంలో జిల్లా కలెక్టర్ చొరువతో ఇటీవల హైదరాబాదులో 30 సంస్థలతో సమావేశం నిర్వహించగా పలు సంస్థల ప్రతినిధులు కంప్యూటర్లు అందజేయడానికి పలు గ్రామాలను దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చారని హర్షం వ్యక్తం చేశారు.పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని, గ్రామాల అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రైతులను ఆదుకోవడానికి పలు నిర్ణయాలు తీసుకుంటున్నారని,గతంలో ఇచ్చిన హామీల మేరకు అన్ని సంక్షేమ ఫలాలను రాష్ట్రంలో అర్హులైన వారందరికీ అందిస్తున్నామని సీతక్క తెలిపారు.అనంతరం ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని మంత్రి సందర్శించి ఆసుపత్రిలో రోగులను పరామర్శించి వారికి అందుతున్న సేవల గురించి ఆరాతీసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి శివం.ఉపాధ్యాయ, ఆర్డీఓ,ఈ ఈ పంచాయితి రాజ్ అజయ్ కుమార్,జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారిని,మండల ప్రత్యేక అధికారి,తహసిల్దార్,ఎంపిడి ఓ,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న ఆకారపు దంపతులు





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి) :**

మహబూబాబాద్ జిల్లా స్థానిక 17వ వార్డులోనిన్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో స్వామి వారి పట్టు వస్త్రాలు 42,116 రూపాయలకు ఆకారపు హారిక కోదండరాం దంపతులు దక్కించుకున్నారు న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించిన లడ్డు వేలం పాటలో 91,000 116 రూపాయలకు వేల్పుల కనకతారా వెంకటేశ్వర్లు దంపతులు దక్కించుకున్నారు గత సంవత్సరం కూడా 85వేల 116 రూపాయలకు లడ్డును దక్కించుకొని తిరిగి ఈ సంవత్సరం కూడా వారే లడ్డును దక్కించుకోవడం చాలా ఆనందదాయకం అని కాలనీ వాసులు తెలిపారు.

# రెడ్ క్రాస్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ..



**హన్మకొండ, సెప్టెంబర్17(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ ఆవరణలో జాతీయ జెండా ను హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలకవర్గం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందిన పాలకుర్తి దేవస్థానం చైర్మన్

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గత కొద్దీ రోజాల నుండి స్వల్ప అనారోగ్యంతో భాధపడుతూ మంగళవారం హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్న పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ -కృష్ణమాచార్యులు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని పరామర్శించిన



జయరాం తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు లవుడ్య అనిల్, ప్రధాన కార్యదర్శి లౌడ్య వెంకన్న, నాయకులు లౌడ్య రామ్ దాన్, లౌడ్య శ్రీనివాస్, లౌడ్య నరేష్,జాటోత్ విజయ్ భాస్కర్.. పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 17వ విమోచన దినోత్సవం

**చిట్యాల( ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 17 :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ 17వ విమోచన దినోత్సవం జరుపుకుని మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం రజాకర్ల పరిపాలన అంతమందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు గొర్రె శశి మాచర్ల రఘు సుద్దాల వెంకన్న గజరాజు రవీందర్ మొగిలి శ్రీనివాస్ ప్రభాకర్ శ్రీనివాస్ నాగరాజు రాజేందర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రథమ వర్ధంతి సందర్భంగా సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదానం





**పర్వతగిరి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం దేవి లాల్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ కుమారుడు చేతన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేఆర్ నాగరాజు, డిసిసిబి చైర్మన్ మారినేని రవీందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ అత్యంత ఆప్త మిత్రుడైన శ్రీనివాస్ నాయక్ కుమారుడు చిన్న వయసులో చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. బాబు వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమం లో వారికి భోజనం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఎలాంటి కార్యక్రమాలు ఉన్న వృద్ధాశ్రమంలోని అందరూ మనవాళ్లుగా భావించి వారికి ఒక పూట భోజనం వితరణ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి సాంబయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, జిల్లా కిసాన్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యం, హసన్ పర్తి అధ్యక్షులు మహేందర్ రెడ్డి బ్లాక్ సెల్ తిరుపతి, ఖీలావరంగల్ విజయ్ ప్రకాష్, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పర్వతగిరి మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, నరెడ్ల సంతోష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ, సెప్టెంబర్17(ప్రజా జ్యోతి):** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనాగాల వెంకట్రాం రెడ్డి, మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేముల శ్రీనివాస్, విజయ శ్రీ రజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్లు ఏ. నాగరాజు. సుంచు చంద్రయ్య, రావుల సదానందం, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకులు, బాబా భాయ్, సయ్యద్ రజాలి, తౌటం రవీందర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, కరాబు రాజేశ్వర్ రావు, బండారి జనార్ధన్ గౌడ్, రహీమున్నిస్సా బేగం, సుగుణాకర్ రెడ్డి, సిరిల్ లారెన్స్, తాళ్ళపల్లి సుధాకర్, మొహమ్మద్ జాఫర్, సత్తు రమేష్, బి. శ్రీధర్ యాదవ్, షేక్ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.



# టీజీ ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**హన్మకొండ, సెప్టెంబర్17(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను మంగళవారం టిజిఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం హన్మకొండ నక్కల గుట్ట లో టిజిఎన్పీడీసీఎల్ ఇంచార్జి డైరెక్టర్ హెచ్ఆర్డీ బి.అశోక్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో గౌరవ వందనం సమర్పించారు.తర్వాత విధి నిర్వహణలో ప్రాణాలు కొల్పోయిన విద్యుత్ ఉద్యోగుల అమరుల స్థూపం వద్ద పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ టి .సదర్ లాల్ , ఇంచార్జి డైరెక్టర్ ఫైనాన్స్ వి . తిరుపతి రెడ్డి , ఇంచార్జి డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్, ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి .జనార్ధన్ . సి.జి. యంలు రవీంద్రనాథ్ , కిషన్ , అశోక్ , బికంసింగ్ , కె .ఎన్ గుట్ట , జియంలు దేవేందర్ , వెంకట కృష్ణ , నాగప్రసాద్ , శ్రీ కృష్ణ , సత్యనారాయణ , కంపెనీ కార్యదర్శి కె.వెంకటేశం, వరంగల్ ఏపిటిఎస్ సి.ఐ గణేష్, ఎస్.ఐ సుధాకర్ , అకౌంట్స్, ఇంజనీర్స్, పిజి ఉద్యోగులు, ఆర్టిజన్స్, ఏ.పి.టి.స్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు. .

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి



– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హన్మకొండ, సెప్టెంబర్17(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రైతంగ సాయుధ పోరాటస్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.మంగళవారం హనుమకొండ లోని గిరిజన భవన్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో ముఖ్య అతిధిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై మాట్లాడుతూ నైజాం రాచరిక ప్రభుత్వం రద్దు కావాలి, దున్నేవానికి భూమి ఇవ్వాలి, రైతాంగానికి భూమి హక్కులు ఇవ్వాలి, వెట్టిచాకిరీ రద్దు కావాలి, మాతృభాషలోనే విద్యాబోధన జరగాలనే ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరిగింది. ఈ పోరాట ఫలితంగా 10లక్షల ఎకరాల భూమి పంచబడింది. 3వేల గ్రామాలలో ప్రజారాజ్యం ఏర్పడింది. భూమిశిస్తులు రద్దు చేయబడినాయి. వెట్టి చాకిరీ రద్దఅయింది. అప్పటి వరకూ నిర్భందంగా అమలు జరిగిన ఉర్దూ భాషలో విధ్యాబోధన రద్దు చేయబడి తెలుగు సంస్కృతి పునరుద్దరించబడింది. అక్రమంగా రాసుకున్న అప్పుల పత్రాలు రద్దయ్యాయి. ఇంకా అనేక ఘన విజయాలు సాధించిన చరిత్ర ఎర్ర జెండా నాయకత్వాన జరిగిన తెలంగాణ పోరాటం అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని పార్టీ శ్రేణులు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని తమ్మినేని పిలుపునిచ్చారు. వీరవనిత ఐలమ్మ వర్ధంతి రోజయిన సెప్టెంబర్ 10 నుండి నిజాం సంస్థానం ఇండియాలో విలీనం జరిగిన సెప్టెంబర్ 17 వరకూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరపాలన్న సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపును



జయప్రదం చేసిన ప్రజలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు. ఈ మహత్తర పోరాటాన్ని కొంతమంది దుష్ట శక్తులు హిందూ, ముస్లింల వ్యతిరేక పోరాటంగా చితీకరిస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న ముస్లిం రాజు అయినా నిజం కింద భూస్వాములు, జాగీర్దార్లయినా విస్నూర్ రాంచందర్ రెడ్డి లాంటి అనేక మంది ప్రజలపైన జరిపిన ఆకృత్యాలు అంత ఇంత కావు అని, ప్రజల పై పన్నుల పేరుతొ దోపిడీ చేసి మహిళలను చెరిచారు. వీటికి వ్యతిరేకంగా హిందూ ముస్లిం అనే తేడా లేకుండా సామజిక దోపిడీ, పీడనకు వ్యతిరేకంగానే తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి కోసం సాగిన పోరే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. ఆ పోరాటాన్ని స్మరించుకోవటానికి మాత్రమే కాదు. ఆ పోరాట కర్తవ్యాలు పూర్తి కాలేదు. మోడీ ప్రభుత్వ విధానాలు ప్రజల బతుకుల్ని బజారు పాలుజేస్తున్నాయి. సాధించుకున్న కనీస హక్కుల్ని కాలరాస్తున్నాయి. పౌర హక్కులు, ప్రజాస్వామ్యం మృగ్యం అవుతున్నాయి. తెలంగాణా సాయుద రైతాంగ పోరాట స్ఫూర్తితో ఈ ప్రజా పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళులు అని పిలుపునిచ్చారు. సభకు ముందు ఏకశిలా పార్క్ వద్ద ఉన్న సాయుధ పోరాట యోధుడు రను నాయక్ విగ్రాహానికి తమ్మినేని జిల్లా నాయకత్వం తో కలిసి పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, డ్.తిరుపతి, జి.రాములు, కాడబోయిన లింగయ్య, లచ్చుల్ దీప జిల్లా నాయకులు టి.ఉప్పలయ్య, వాంకుడోతు వీరన్న, మంద సంపత్, భాను నాయక్, నోముల కిషోర్, కంచర్ల కుమారస్వామి, వల్లెపు రాజు, రమేష్, కుక్కమూడి రవీందర్, అశోక్, రజిత, రాఘవులు, పర్వతాలు, స్వరూప, ఓరుగంటి సాంబయ్య, జె .రమేష్, డ్.రాజేందర్, పద్మ, శ్రీకాంత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణంలో ఆర్టీసీ చౌరస్తాలో వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు హం సాత్ ఫౌండేషన్

**జనగామ జిల్లా సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ):-**
జనగామ ఆర్టీసీ చౌరస్తాలోవినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు ముఖ్య అతిథులుగా జనగామ ఏసిపి పార్థసారధి విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారఅనంతరం జనగామ ఏసిపి పార్థసారధి మాట్లాడుతూ జనగామ పట్టణ కేంద్రంలో గత మూడు సంవత్సరాల నుండి హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా వారి సొంత డబ్బులతో వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు దాహార్తి తీర్చేందుకు వాటర్ బాటిల్ పంపిణీ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని వారు అభినందించారు విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఈ కార్యక్రమం చేపడుతున్న మహమ్మద్ యాకూబ్ పాషా కి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇస్మాయిల్ మైనార్టీ నాయకులు సలీం ఏక్ మినార్ మక్కా మసీద్ అధ్యక్షులు జమాల్ షరీఫ్ టీఎస్ మీసా జిల్లా అధ్యక్షులు అంకుష్ షావలి ఆర్టీసీ కాలనీ ముస్లిం యువజన నాయకులు మహమ్మద్ ఆజాం. అక్బర్. ఇమ్రాన్. ఆసిఫ్. అజీజ్. ముజీబ్. తదితరులు పాల్గొన్నారుముస్లిం కులమతాలకు అతీతంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఉడుత వనక్కకి పరామర్శ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 17 :**
మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన ఉడుత వనక్క తండ్రి కూడా రాజసమయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య గొర్రె శశికుమార్ మాచర్ల రఘు శ్రీ పెల్లి అనిల్ మైదాన్ శ్రీకాంత్ వల్లాల ప్రవీణ్ సుదగాని శ్రీను రావుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబిలో జాతీయ జెండా ఆవిష్కరించిన మార్నెని రవీందర్ రావు

**హన్మకొండ, సెప్టెంబర్17(ప్రజా జ్యోతి):**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొనీ హన్మకొండ డిసిసిబి బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతకాన్ని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ వజీర్ సుల్తాన్, నర్సింగ రావు, రమేష్,దొంగల రమేష్,ఏలగం రవి రాజు,ఎర్రబెల్లి గోపాల్ రావు,జిఏం ఉషా,బ్యాంక్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ



**చిట్యాల( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 17 :**
ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని తలు కార్యాలయాల్లో జెండావిష్కరణ ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తాసిల్దార్ సునీత జెండా ఆవిష్కరించారు వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ గుమ్మడి శ్రీదేవి జెండా ఆవిష్కరించారు.

## యువ రెడ్డి నూతన కమిటీ ఎన్నిక

**జనగామ జిల్లా సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ):-**



జనగామ మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన యువ రెడ్డి నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది.కమిటీ అధ్యక్షులుగా ఎడ్ల నరేష్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా ఆవుల ప్రశాంత్ రెడ్డి,గౌరవ అధ్యక్షులుగా చెట్రెడ్డి శ్రీకాంత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆవులప్రదీప్ రెడ్డి, కోశాధికారి గా సారబుడ్ల మధుసూదన్ రెడ్డి,ముఖ్య సలహాదారులుగా నిమ్మతి వినోద్ రెడ్డి,పాశం సంపత్ రెడ్డి,పాశం చంద్ర రెడ్డి,చల్ల ప్రవీణ్ రెడ్డి,పోల పెల్లి తిరుమలరెడ్డి,నిమ్మతి అజయ రెడ్డి,శమకూర శ్రవణ్ రెడ్డి,చల్ల నవీన్ రెడ్డి,శమకూర భారత్ రెడ్డి లను ఎన్నుకున్నారు.నూతన కమిటీకి పలువురు గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## జనగామ శ్రీ అభయాంజనేయ స్వామి గణేష్ పరపతి సంఘం



**జనగామ జిల్లా సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ):-**

శ్రీ అభయాంజనేయ స్వామి (గణేష్ పరపతి సంఘం) ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ దేవాలయం, కుర్మవాడ నందు జరుగుతున్న గణేష్ నవరత్రోత్సవాల్లో భాగంగా మట్టి గణపతిని పూజిస్తూ, గత తొమ్మిది రోజులుగా అన్నదానం నిర్వహిస్తున్న సంఘం నేతృత్వంలో గత రెండు రోజులుగా మైత్రేయి కళాక్షేత్రం మాస్టర్ సుఖేశ్ అధ్యక్షతన కూచిపూడి నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ మరియు సంఘం అధ్యక్షులు కానుగంటి ముత్తయ్య , ఉపాధ్యక్షులు సుధగాని కుమార్ గౌడ్ , కార్యదర్శి ఉల్లెంగుల రాజేష్ , కోశాధికారి కానుగంటి శివ మరియు సంఘం సభ్యులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది.

## పరకాల పిఎసిఎస్ చైర్మన్ గా చందుపట్ల రాజేందర్ రెడ్డి.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి :**



పరకాల పిఎసిఎస్ నూతన చైర్మన్ గా చందుపట్ల రాజేందర్ రెడ్డిని నియమించడం జరిగిందని డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ నీరజ తెలిపారు. పిఎసిఎస్ లో జరిగిన అవకతవకలపై అధికారులు విచారణ జరిపిన అనంతరం నాగయ్యను చైర్మన్ పదవి నుండి తొలగించి నూతన చైర్మన్ గా రాజేందర్ రెడ్డిని నియమించినట్లు డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ నీరజ తెలిపారు.

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74 వ జన్మదిన వేడుకలు

**చిట్యాల( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 17 :**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాన్ని ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలుపుతూ అభివృద్ధి పథంలో నడుపుతున్నటువంటి ప్రధాని నరేంద్ర మోడీ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ప్రధాని మోడీని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని తెలిపారు.అనంతరం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు తీగల జగ్గయ్య ను ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకుని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు



మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు అనిల్ రవీందర్ మొగిలి శ్రీను సురేందర్ శ్రీకాంత్ సారంగపాణి ప్రవీణ్ ప్రభాకర్ రాజేందర్ రామకృష్ణ నాగరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక హక్కుల సాధనకై పోరాడాలి

**-బీసీడబ్ల్యూఎఫ్-సిఐటియు**

**-జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**

**- 23న చలో హైదరాబాద్**

**మరిపెడ సెప్టెంబర్17,(ప్రజా జ్యోతి):**

కార్మిక హక్కుల సాధనకై ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ఉద్యమించాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ (బీసీ డబ్ల్యూ ఎఫ్ - సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘము గ్రామ కమిటీ సమావేశం దూడపాక ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొండ ఉప్పులయ్య మాట్లాడుతూ కార్మిక సంక్షేమాన్ని ప్రభుత్వాలు కార్పొరేట్ బీమా రంగాలకు తాకట్టు పెట్టే విధంగా కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను పాలకవర్గాలు విచ్చలవిడిగా దారి మళ్ళిస్తున్నారని ఆరోపించారు.కార్మిక సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కార్మిక సంక్షేమ వెల్ఫేర్



బోర్డుని కాపాడుకోవడానికి ప్రతి కార్మికుడు గ్రామ గ్రామాన కదిలి రావాలని సెప్టెంబరు 23న కార్మిక కమిషనర్ కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈసమావేశంలో మండల నాయకులు పుష్పక ముత్తయ్య దూడపాక రాములు గ్రామ అధ్యక్షులు దూడపాక ఉపేందర్ ఉపాధ్యక్షులు చిరంజీవి కార్యదర్శి వై వెంకట్ రాములు, కోశాధికారి డి వెంకట్రాములు, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

# గంగారం మండలంలో నేడే మంత్రి-సీతక్క పర్యటన

**-దాదాపుగా 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**గంగారం సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

గంగారం మండల కేంద్రంలో బుధవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలపై శంకుస్థాపనలు ప్రారంభించనున్నారు గంగారం మండల కేంద్రం నుంచి కామారం వరకు 20 కోట్లతో డబల్ రోడ్డు కోమట్లగూడెం పెద్ద పెద్ద రోడ్డంపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి 3.5 కోట్లు మర్రిగూడెం పెద్దవారుపై బ్రిడ్జి నిర్మాణానికి 3.60 కోట్లు,దొరవారి వేంపల్లి తార్ రోడ్డు రెన్యువల్ కు 1 కోటి 50 లక్షలువెంకమ్మ గుంపు తారు రోడ్డు రెన్యువల్ కు 80 లక్షలుబర్ల గుంపు తారు రోడ్ రెన్యువల్ 80 లక్షలుకొడిషలమిట్ట గ్రామం నుండి పంది పంపుల గ్రామం వరకు తారు రోడ్ నిర్మాణానికి 5 కోట్ల 20 లక్షలు,మామిడిగూడెం నుండి మిర్యాలపెంట గ్రామానికి 1 కోటి 50 లక్షలు తారు రోడ్డులనుతెలంగాణా రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు,సంక్షేమశాఖ మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ దనసరి.అనసూయ(సీతక్క) తో పాటు ఎంపీ బలరాం నాయక్ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు ఇట్టి కార్యక్రమానికి



మండలంలోని నాయకులు,మండల నాయకులు,అనుబందసంఘాల అధ్యక్షులు,యూత్ నాయకులు,సీనియర్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,గ్రామకమిటీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు,సీతక్క అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని గంగారం మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చా.

# తెలంగాణ తల్లీ చిత్ర పటానికి పాలాభిషేకం..

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లీ చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,మహిళా నాయకురాల్లు, అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# నేడే ఎవరు మారాలి షాట్ ఫిలిం పార్ట్ 2 విడుదల

**జనగామ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ):-**
కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) అధ్వర్యంలో ఎవరు మారాలి షాట్ ఫిలిం పార్ట్ 2 యూట్యూబ్ లో ఈనెల 18న విడుదల చేస్తున్నారు. దీనికి సంబంధించిన తమ్మినేల్ మంగళవారం జనగామలో ఆవిష్కరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత పైన పలు అంశాలు చర్చించి ప్రజల్లో చైతన్యం, అవగాహన కలిగించేది ఈ షార్ట్ ఫిలిం.ఈ ఫిలింలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సమాజానికి చక్కని సందేశాన్ని అందించారు. ఈ షాట్ ఫిలిం కథ,స్క్రీన్ ప్లే,దర్శకత్వం అయిలా సొమనర్సింహచారి, డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, సమన్వయ కర్త జి.కృష్ణ, నటీనటులు అయిలా సొమబ్రహ్మచారి, అయిలా సోమనర్సింహాచారి,లగిశెట్టి ప్రభాకర్, జి.కృష్ణ, దిగోజు నర్సింహచారి, దిగోజు సాంబయ్య చారి, బత్తోజు సిద్దిరాములు, గంగభవాని,బుదారపు లావణ్య,గొలుసుల ఎల్లయ్య, అంబాల శ్రీనివాస్ గౌడ్, మల్యాల జనార్ధన చారి, చిలుమోజు దక్షిణామూర్తి, సాయికిరణ్, శివనాద్ గౌడ్,సాయికుమార్,బన్నీ,హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ




సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు జి.కృష్ణ మాట్లాడుతూ సిసిసి జనగామ యూట్యూబ్ ఛానెల్ ఎవరు మారాలి పార్ట్ 1 కు వస్తున్న తరహాలోనే అదరిస్తారనే విశ్వాసాన్ని వెల్లబుచ్చారు. చిత్రాన్ని అందరు వీక్షించాలని, లైక్,సబ్స్క్రైబ్, కామెంట్ చేయాలని కృష్ణ తెలిపారు.

---

# యాజమాన్య పాఠశాలల వివరాలను యు డైస్ ప్లస్ వెబ్సైట్లో నమోదు చేయాలి



**-మండల విద్యాశాఖ నోడల్ అధికారి కొమురయ్య.**

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 17 ( ప్రజాజ్యోతి ) :-**
స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ నోడల్ అధికారి కొమురయ్య అధ్యక్షతన మంగళవారం మండల పరిధిలోని అన్ని రకాల యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యుడైస్ ప్లస్ వెబ్సైట్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు యుడైస్ ప్లస్ వెబ్సైట్ (పోర్టల్) నందు ఉపాధ్యాయుల,విద్యార్థుల సంఖ్యతో పాటు పాఠశాలలకు అందుతున్న ఆర్థిక వనరులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రత్యేక పథకాల వివరాలను నమోదు చేయాలని, వీటిని ప్రామాణికంగా తీసుకుని విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆయా పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు,రెండు జతల ఏకరూప దుస్తులు, రాత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడానికి వీలుంటుందని అన్నారు. భవిష్యత్తులో



10వ తరగతి విద్యార్థుల పేర్లు, వివరాలు యుడై స్ ప్లస్ లో నమోదు చేస్తేనే పరిగణనలోకి తీసుకుంటారని తెలిపారు. యు డైస్ ప్లస్ ద్వారా ఎన్ని పాఠశాలల కు ఎన్ని ప్రయోగశాలలు కావాలని అంశాన్ని ప్రతిపాదిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలకు బడ్జెట్ ను కేటాయిస్తారని, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానంగా కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు చేసేందుకు యు డైస్ ప్లస్ ఎంతో ఉపయోగపడుతుందని, అన్నారు. కావున ప్రతి ప్రధానోపాధ్యాయుడు ఈనెల 19వ తారీకు లోపు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాల్సిన పూర్తి బాధ్యత వారిదేనని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమనికి రిసోర్స్ పర్సన్ గా కరుణాకర్,స్కూల్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఘనపూర్ వ్యవహరించగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్, మిసరగండ్ల సంపత్, మండల పరిధిలోని అన్ని రకాల యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది గిరి, సునీత, లవన్, జ్యోతి, వెంకటేశ్వర్లు, శ్రీలత, ప్రవీణ్ కుమార్, రామ తులసి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# చెంగెల్లి వంశం వారి ఆధ్వర్యంలో కుంకుమ పూజ..

**హన్మకొండ, సెప్టెంబర్17:**
హన్మకొండ జిల్లా హసన్ పర్తి 66వ డివిజన్లో విశ్వబ్రాహ్మణులు చెంగెల్లి వంశం వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపంలో మహిళలంతా చెరి కుంకుమ పూజ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఆదిదేవుడు వినాయకుని ఆశీస్సులు చెంగిల్లి వంశం వారికి ఎల్లప్పుడూ లభించాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని భగవంతుని ప్రార్థించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంగెల్లి విజయ, మాధవి, సరోజన, వాణి, దివ్య, విక్రమ్, మల్లేష్ చారి, నరేష్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్**
**- మరిపెడ మహిళా వికాస సంఘం వార్షిక మహాసభ**




**మరిపెడ సెప్టెంబర్17,(ప్రజా జ్యోతి) :**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్ అన్నారు.మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో మరిపెడ మహిళ వికాస సంఘం వార్షిక మహసభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మహిళలు గ్రూపు లీడర్ లాగా ఉంటూ, వారు అనేక రంగాలలో ముందజడంలో ఉండాలని, నాయకత్వం మంచి నాయకుడిని చేసే లక్షాణాల సముదాయం కాబట్ట మహిళలు అన్నీ రంగాలలో రాణిస్తూ ముందుకు కొనసాగాలన్నారు. అనాధ పిల్లలు మరియు ఆనాధ వృద్ధుల గురించి సంవత్సరం ఆడిట్స్ రిపోర్ట్స్ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమేన్ కో ఆర్డనేటర్లు గోపు జ్యోతి,సుజాత, అమూల్య, మండలం కో ఆర్డినేటర్ గంధశిరి ఉపేంద్ర,సహా కో అర్డినేటర్స్ జుజ్జురి ఉపేంద్ర, డోనెకెన ఉపేంద్ర పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం

**- ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు**



**మరిపెడ సెప్టెంబర్17,(ప్రజా జ్యోతి) :**
"తెలంగాణా ప్రజా పాలన దినోత్సవాన్ని" పురస్కరించుకొని మరిపెడ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ నందు 'జెండా ఆవిష్కరణ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.అనంతరావు నాటి ఉద్యమ స్ఫూర్తి రగిలించిన అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ జాతి అస్థిత్వానికి మార్గదర్శకాలు అని, వారి ఆదర్శాలు విద్యార్థులకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, దేవులా,నెహ్రూ,స్వప్న, ప్రకాష్,రమేష్ రెడ్డి, ప్రసాదరావు, సారయ్య,జహేదా బేగం, సురేష్, బాబూరావు,అనిత, సుధా,మంజుశ్రీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అనంతపద్మనాభ స్వామి ఉత్సవాలు



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 17( ప్రజాజ్యోతి) :**
రఘునాథపల్లి మండలంలోని పతే షాపూర్ గ్రామంలో నీ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో వెలసిన అనంతపద్మనాభ స్వామి చతుర్థి సందర్భంగా మంగళవారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు జిల్లాలో ఎక్కడా లేనివిధంగా ప్రతేశాపూర్ లో అనంత పద్మనాభ స్వామి వెల్లడం వెలవడంతో పలు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు108 మంది దంపతులు కోటి భక్తులతో దీపారాధన చేశారు పలు జిల్లాల నుండి వచ్చి భక్తులతో ఆలయం కిక్కిరిసింది ఆలయ పూజారి రాజేష్ భార్గవ శాస్త్రవేత్తంగా అనంతపద్మనాభ స్వామి ప్రాత కదా దీపారాధన నిర్వహించారు గ్రామ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో అనంత వత్తులతో దీపారాధన చేశారు కుటుంబాలను చల్లగా చూడాలని ముక్కుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు ప్రముఖులు పరికరం ప్రసాద్ వజూరి జయహరి పబ్బ సంపత్ మడిశెట్టి సోమశేఖర్ ఊరం ఉపేందర్ నాగబండి రవీందర్ కాటేపల్లి సుధాకర్ అయితే జయరామ్ మోతు కృష్ణమూర్తి బయల్దే నర్సింగరాములు కందుకూరి శ్రీనివాస్ పాల్గొని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## జనగాం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 17( ప్రజాజ్యోతి) :**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుటకు మార్కింగ్ చేసినటువంటి స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ స్టేషన్ ఘనపూర్ ఇన్చార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య, పిలుపుమేరకు ఈ రోజు ఉదయం 11 :00 గంటలకు జనగాం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్.తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయుట జరిగినది, ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు గూడ కిరణ్ కుమార్, ఉద్యమకారులు బొంగు ఐల్లయ్య, కావాట్టి రాజయ్య, పతేషాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యామంకి కృష్ణ, పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులు తదితరులు, కడారి సురేష్, దేవర యాకయ్య, పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం..





**-అమరవీరులకు నివాళులర్పించిన బిజెపి నాయకులు..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి :**
తెలంగాణ విమోచన దినోత్సవం, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్ పాల్గొన్నారు. మొదటగా అమరవీరుల మైదానంలో అమరవీరులకు నివాళులర్పించి, శక్తి స్తల్ వద్ద విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం మొత్తం స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వస్తే మనకు తెలంగాణ కు మాత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందన్నారు. నిజాం రజాకార్ల ఆధీనంలో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా స్వాతంత్ర్యం రావడం జరిగిందని రజాకారులకు ఎదురు నిలిచి పోరాడిన తెలంగాణ గడ్డ మన పరకాల పురిటి గడ్డ అని అన్నారు.నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..శక్తి స్తల్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. తదనంతరం పరకాల ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

- పశ్చిమ నియోజకవర్గ అన్ని రంగాలలో ముందుకు వెళ్లేందుకు ప్రత్యేక ప్రణాళిక
- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- నియోజకవర్గ స్థాయి సమీక్షాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ
- సమీక్షలు పాల్గొన్న ఎమ్మెల్యే,ఎంపీ, మేయర్, కూడా చైర్మన్,జిల్లా అధికారులు...



**హన్మకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:**
రెండో అతి పెద్ద నగరం వరంగల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర అటవీ, పర్యావరణ, ఎండోమెంట్స్ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. హనుమకొండ జిల్లా సమీకృత కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కొండ సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య ,నగర మేయర్ గుండు సుధారాణి , కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ,కలెక్టర్ లు సత్య శారదా, ప్రవీణ్య , మున్సిపల్ కమిషనర్ తనాజీ వాకాడే , ఆర్డీవో వెంకట్, అన్నిశాఖలా జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం, పోచమ్మ కుంట మోడల్ గ్రేవీ యార్డ్, గ్రేటర్ వరంగల్ పరిధిలోని పార్కు స్థలాల ఆక్రమణ, నగరంలో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై మంత్రులు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారని అన్నారు. అందుకే ప్రత్యేక కార్యచరణ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఎడ్యుకేషన్, హెల్త్ అనేవి రెండు కళ్ళలాంటివని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం తో పాటు వరంగల్ నగరాభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. నగర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులను కూడా విడుదలయ్యేందుకు కృషి చేస్తామన్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వాటికి నిధులను కేటాయిస్తామన్నారు. పేదలకు పెద్దదిక్కుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఉందని ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ఉన్న జిల్లాలు , చత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి వైద్య సేవల కోసం నిరుపేదలు వస్తుంటారని అలాంటి ఆసుపత్రిలో మందుల కొరత అనేది సహించలేనిదని అన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో మందుల కొరత రాకుండా చూసుకోవడంలో అధికారులు ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విద్య వైద్యంపై ఎమ్మెల్యేలు తరచుగా పర్యటించాలన్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా పర్యవేక్షించాలన్నారు. అధికారులు సమన్వయంతో కృషి చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చునని అన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో ఫిర్యాదులను స్వీకరించి వాటికి సంబంధించిన నివేదికను అందించాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముప్పు నుండి ప్రజలను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాపాడినందుకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పాత్రికేయులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, తప్పకుండా ఇంటి స్థలాలను అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పాత్రికేయుల ఇంటి స్థలాల విషయంలో కాలయాపన చేసిందని పేర్కొన్నారు. అలా కాకుండా అర్హులైన వారి జాబితాను ఆయా కమిటీలు అందిస్తే ఇంటి స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారు.రెవెన్యూ, సాగునీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సహకారం అందిస్తే నాలాల విస్తరణ పనులను పూర్తి చేయవచ్చునని తెలిపారు.ఆయా జిల్లాలకు సంబంధించిన, గ్రేటర్ వరంగల్ సంబంధించిన వివిధ అంశాలను గురించి కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, కుడా అధికారులు పాల్గొన్నారు.

# పరకాలలో ప్రజా పాలన దినోత్సవం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో,అమరధామంలో జాతీయ జెండా ఆవిష్కరించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా విష్కరణ చేసిన మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ డాక్టర్.కే నారాయణ, తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ ఏ వెంకటకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, నడికుడ తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో శ్రీనివాస్, ఆత్మకూరు తాహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, దామెర తహసిల్దార్ ఎం జ్యోతి వరలక్ష్మి తదితరులు జెండా ఆవిష్కరణలు చేశారు.



-క్యాంపు కార్యాలయంలో



-అమరధామంలో



-పరకాల మున్సిపాలిటీ లో



-పరకాల ఎంపీడీవో ఆఫీసులో



-నడి కూడా ఎంపీడీవో ఆఫీసులో



-దామెర ఎంపీడీవో ఆఫీస్ లో



-పరకాల ఆర్డీఓ ఆఫీస్ లో

## ఉర్సు నాగేంద్రస్వామిని దర్శించుకున్న చల్లా దంపతులు

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ఉర్సు శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయాన్ని మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు చల్లా దంపతులకు తీర్థ ప్రసాదాలు అందచేసి ఆశీర్వచన చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.

-త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :**
మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారంమండలకేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు త్రివర్ణ జెండాను ఆవిష్కరించి ఘనంగా ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు మండల యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది.ఈ సందర్భంగా అధికారులు సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :**
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు. మంగళవారం మండలం లోని ముల్కనూర్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శవ యాత్ర నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్, మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జల రమేష్ ఆధ్వర్యంలో పాడి కౌశిక్ రెడ్డి శవయాత్ర చేసి అతని దిష్టిబొమ్మ కాల్చారు. అనంతరం ఊస కోయిల ప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే కాంగ్రెస్ శ్రేణులు నీ భరతం పడతారని నువ్వు హుజురాబాద్ లో ఎమ్మెల్యేగా ఏ విధంగా సెంటిమెంట్ అడ్డం పెట్టుకొని గెలిచినావో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని ఇలాంటి చిల్లర మల్లర మాటలు మాట్లాడి రాష్ట్రంలో నువ్వు ఏదో సెన్సేషన్ ఐదామని చేస్తున్న ఈ ప్రయత్నం అని చిల్లర పనులు మాని హుజురాబాద్ నియోజవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి కి పీసీసీ పదవి ఇప్పించినంత స్థాయిలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ వీడి టీఆర్ఎస్ లో ఎందుకు చేరి నారో చెప్పాలని కెసిఆర్ చెప్పులు మొసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యా వని మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో నీ బిడ్డ ,నీ భార్యను అడ్డుపెట్టుకొని హుజురాబాద్ ప్రజలందరి నీ బ్లాక్ మెయిల్ చేసి సెంటిమెంట్లు రగిలించి గెలిచావే తప్ప నీకు ప్రజల్లో ఏమాత్రం లేదని అది గుర్తుపెట్టుకోవాలని నువ్వు రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయిని కాదని ఇంకోసారి ఇలాంటి రిపీట్ అయితే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిన్ను ఈ రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరగకుండా చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గన్నవేని కొమరయ్య,ఒద్దుల సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు గొల్ల పూర్ణం, భాష,జక్కుల అనిల్, తాళ్లపల్లి కిరణ్ ,మాచర్ల కుమారస్వామి, మాడుగుల యాదగిరి, కొమ్ముల రవీందర్, బొల్లంపల్లి సెడ్రిక్ ,దున్నపోతుల కొమురయ్య , మాడుగుల వీరస్వామి, మాడుగుల స్వామి, రుద్రాక్ష సారయ్య, పొన్నాల మురళి ,రంగు మణిదీప్, మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప ,కవ్వంపల్లి స్వర్ణలత, గొల్లపెల్లి రంజిత్ ,బొల్లంపల్లి రాజకుమార్ ,కీర్తి సురేష్, సట్ల మధు, సాతూరి జేమ్స్ ,నాగిశెట్టి, నిఖిల్, గొర్రె చందు ,కుర్ర శ్రీకాంత్, చిదురాల శేఖర్ , లింగం ,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం



గార్ల,సెప్టెంబరు 17(ప్రజా జ్యోతి) :

గార్ల మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యాప్తంగా భక్తులు ఘనంగా గణనాథుని శోభయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని జీవంచిపల్లి గ్రామం జై భీమ్ యూత్ ఆధ్వర్యం లో శ్రీ గణేష్ కమిటి నిర్వహణ లో లడ్డు వేలంపాట నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన సిరిపంగి రంజిత్ 40116 రూపాయలకు లడ్డు పాట పాడినారు.మరో లడ్డు అదే గ్రామం కి చెందిన గిన్నారపు రాకేష్ 30516 రూపాయలకు మహా దివ్య ప్రసాదాన్ని స్వీకరించారు.ఈసందర్భంగా శ్రీ గణేష్ కమిటి సభ్యులు మాట్లాడుతూ గత పదకొండు రోజుల నుండి విశేష పూజలు కుంకుమార్చనలు ,అన్నదాన కార్యక్రమాలతో గ్రామ గ్రామాన భక్తుల చేత పూజలందుకొని గణనాథులు గంగమ్మ ఒడిలో చేరబోతుందని అన్నారు.ఉదయం మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించారు. అదేవిధంగా ప్రతి గణనాథుని మండపాల వద్ద లడ్డూ వేలం వేయడం జరిగిందని అధిక సంఖ్యలో లడ్డూ వేలం పాడిన భక్తులు పాల్గొని స్వామివారి లడ్డూ ప్రసాదాలను వేలంలో భక్తులు పొందారని వారు తెలియజేశారు.మండల కేంద్రంలోని ప్రతి కాలనీ నుండి సాగిన శోభాయాత్ర జీవంచిపల్లి ,నెహ్రూ సెంటర్, శివాలయం, పెద్ద బజార్,మజీద్ సెంటర్, చాపల మార్కెట్ మీదుగా వరకు గణేష్ శోభాయాత్ర సాగింది. శోభయాత్రలో చిన్న పెద్దలు పురుషులు మహిళలు నృత్యాలు చేసి అలరించారు.మండల వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది లు గణేష్ నిమజ్జనన్ని శాంతియుతంగా జరిగే విధంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.ఈనిమజ్జన కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, కుల సంఘాల, ప్రతినిధులు యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శేఖర్ అకాలమృతి తీరని లోటు




తొర్రూరు, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి ) :

పిడిఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జలగం శేఖర్ అకాల మృతి విప్లవభావాలకు తీరని లోటని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న, తొర్రూరు మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా పిడిఎస్యు నాయకుడిగా ఎన్నో విద్యార్థి సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడినాడని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి,సిపిఎం మండల కార్యదర్శి బొల్లం అశోక్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బంధు నారాయణ, మురళీకృష్ణ నాగమల్లు,విద్యార్థి సంఘాల నాయకులు ఉపేందర్ తో పాటు ముంజంపల్లి వీరన్న, నకిరకంటి కొమరయ్య, లింగయ్య ,దుర్గయ్య ,నాగన్న ,లక్ష్మారెడ్డి తదితరులు సందేశం ఇవ్వగా తండా సురేష్ అధ్యక్షత వహించగా మాజీ విద్యార్థి నాయకులు మిత్రులు తదితరు ప్రసంగించి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

కొత్తగూడ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి) :



కొత్తగూడ మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి మురళి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశమంతటా స్వాతంత్రం సిద్ధించి స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్న తరుణంలో తెలంగాణ మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతుందని అన్నారు ఆ యొక్క రజాకార్లు ఇళ్లలోకి చొరబడి మగవాళ్ళను కాల్చి చంపుతూ, మహిళలను నగ్నంగా బతుకమ్మ ఆడించినటువంటి సందర్భాలను గుర్తు చేశారు. ఆ యొక్క పరిస్థితులలో నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ "ఆపరేషన్ పోలో" ద్వారా కాసిం రాజ్వి మెడలు వంచి తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుండి 1948 సెప్టెంబర్ 17 న విముక్తి కల్పించారని అన్నారు నాటి నుండి నేటి వరకు ఈ యొక్క పార్టీలు మా ప్రభుత్వం వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరిపిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం లోకి వచ్చాక వివిధ రకాల పేర్లతో తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరుస్తున్నారని అన్నారు ఈ యొక్క రేవంత్ రెడ్డి సర్కారు ప్రజా పాలన దినోత్సవం పేరుతో ఈ వేడుకలను నిర్వహించడం అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని అన్నారు రానున్న రోజుల్లో తెలంగాణలో ఏర్పడబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని మీము అధికారంలోకి వచ్చాక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి. మధు, బీజేపీ మండల కోశాధికారి తుపాకుల. పరుశరామ్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు వజ్జ. రవి, చేవ్వ. రాంచందర్, మోర్చా అధ్యక్షులు జాడి. అశోక్, సీనియర్ నాయకులు గుగులోత్. స్వామి నాయక్, బానోత్.హరిలాల్ నాయక్, వాసు,గణేష్,ఈర్ధం. నర్సయ్య,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగపురం. బిక్షపతి, కొత్తగూడ బూత్ అధ్యక్షులు పిన్నింటి. రవీందర్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గుగులోత్. రూప్లా నాయక్,సీనియర్ నాయకులు మెరుగు. నాగరాజు,డికొండ. రవి, విజయ్,గోనెల. బాబు,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తల(పెద్దల)పండగ కు సెలవు మంజూరు చేయాలి

**-ఆదివాసీ హక్కుల పోరాట సమితి**

**- తుడుం దెబ్బ**

కొత్తగూడ సెప్టెంబర్17(ప్రజాజ్యోతి) :

సెప్టెంబర్ మాసంలో ఉత్తర కార్తీ మొదటి పాధంలో బుధ, గురు వారములలో ఆదివాసీ ఆచార సంస్కృతి సంప్రదాయాల తో ప్రకృతికి అనుబంధంగా జరుపుకునే పండగ " కొత్తల (పెద్దల) పండుగ.ఇటీవల ఉమ్మడి కొత్తగూడ మండల కేంద్రంలో " ఆదివాసీ దోర పటేళ్ల" సంఘ నాయకులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని సెప్టెంబర్ 18 న ఉమ్మడి కొత్తగూడ మండల పరిధిలో ఉన్న అన్ని ఆదివాసీ గూడెం లు " కొత్తల పండుగ" నీ జరుపుకోవాలని నిర్ణయించడం జరిగింది.కొత్తల పండుగ విశేషాలు తెలుపుతూ బుధవారం ఉదయం ఇంటిల్లి పాది నిద్రలేచి ఇల్లు ,వాకిలి శుద్ధి చేసుకొని తలంటి స్నానం చేసి గ్రామ పెద్ద(పెరామయ్య లేదా పూజారి)డప్పు వాయిద్యాల తో ఇంటింటికీ తిరిగి ,సళ్ళ,అంబలి , జవ చేసుకొని ఊరి బయట తోరణ స్థంబాలు గ్రామానికి నాలుగు దిక్కులు పాతి సళ్ళ ,అంబలి తో అరబోస్తారు.ఇంటి వెల్పులకు కొత్త ధాన్యాలు, సారా,కోడిపిల్ల,బలి ఇచ్చి ఇంటిల్ల పది సల్లంగ వుండాలని మొక్కుతారు.ఇంటిలో పెతర్లు(పెద్దలు)కు కొత్త ధాన్యాలు , పాలు,చెక్కెర తో పాయసం చేసుకుంటారు.ఇంటిలో పెద్దలు చనిపోయిన సందర్భం లో గానీ నూతన వధూవరులను తమ వంశికులుగా పూర్తి స్థాయిలో హక్కులు కల్పించే విధంగా తల్లి కోడిని ఇంటి ఈశాన్యం గదిలో నిసాని మొగరానికి మొక్కుకొని ఆచార సాంప్రాధయాల తో ఇంటిలో ఎన్ని గుంబలు ఉంటాయో అన్ని గుంబల వద్ద ఇప్ప సారా ను ఇప్పకు డోప్పులో పోచి ఒక డొప్పులో పాయసం ఉంచుతారు. సారని అరపోసి కోడిని గుంబలకు అటు ఇటు కొడుతూ వద్దే సెలవు అడుగుతూ కోడిని కొట్టి చంపుతారు.కోడిని ముక్కలు చేసి విడివిడిగా పడి అన్నం వండి వడ్డే అనుమతి ( సెలవు ) తో వంశ సభ్యులందరికీ వడ్డిస్తారు.శనర్ధి (సెలవు) అనే పదం తో సెలవు అడిగి అందరు భోజనం చేస్తారు.నూతనంగా పెళ్ళీ అయన అమ్మాయి తన పుట్టింటి వారి గొట్టు గోత్రాలు విడిచి తన భర్త యొక్క గొట్టు గోత్రం లోకి మార్పిడి చెందుతుంది. అట్టి క్రమంలో తన తల్లి గారి ఇంటి ఆచార సంప్రదాయాలు ఏవి కూడా చెల్లవు.మరునాడు ఉదయం పెద్దలు పెతర్ల పేరుతో ఇంటి పని వాళ్లకు ఇతరులకు అన్నదానం వస్రదనం సమర్పించి "కొత్తల (పెద్దల)పండుగ"అయి పోయినట్లుగా భావిస్తారు.ఉమ్మడి కొత్తగూడ మండల కేంద్రంలో సెప్టెంబర్ 18 న జరిగే కొత్తల పండుగ కి ఉమ్మడి మండల ఎం ఇ ఓ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సెలవు మంజూరు చేయాలని ఎం ఇ ఓ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది .కార్యక్రమంలో పూనేం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కొత్తగూడ , కుంజ నర్సింగ రావు ఆదివాసీ ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్, పూనేం సతీష్ పాల్గొన్నారు....

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు

మరిపెడ సెప్టెంబర్17,(ప్రజా జ్యోతి) :



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలోఘనంగావినాయకనిమజ్జనంకార్యక్రమంజరిగింది,విఘ్నేశ్వరు ని మండపంలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు,హుండీ,పండ్లు దక్కించుకున్న భక్తులకు విఘ్నాలు తొలగి గణనాధుని ఆశీస్సులతో చేసే ప్రతి వ్యాపారంలోను మంచి లాభాలు కలిగి కుటుంబ సభ్యులందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు.మరిపెడ మున్సిపాలిటీ లో ఫ్రెండ్స్ యూత్ఆధ్వరంలోనిగణనాథుడికిప్రత్యేకగుర్తింపుఅనేది ఉంటుంది.అలాగే అన్నదానంనిర్వహణకూడాఎంతోహాట్టహాసంగాప్రతిఏటానిర్వహిస్తున్నారు. గణేష్ నవరాత్రు లలో యువకులు,పిల్లలు,పెద్దలు గణనాధుని పై భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు,మహిళా భక్తులు కుంకుమ పూజ నిర్వహించడం తో పాటు ప్రతిరోజూ పూజ కార్యక్రమం లో ప్రత్యేక భక్తి శ్రద్ధలతో చూపించారు.డప్పు వాయిద్యాలతో,ఆటపాటలతో నృత్యాలనడుమగణనాధున్నిభక్తిశ్రద్ధలతో,ఉప్పలరమేష్,ఓడపెల్లిఉపేందర్, భయ్యారవి,ఉప్పలమధు,భయ్యాశ్రీను,ఉప్పలవెంకన్న,కర్ణకర్,నరేష్రెడ్డి,ఉప్పలసత్యం,మంగమ్మ,శైలజా,రేణుక,ఉప్పలసంతోష,మహేశ్వరి,ఉప్పలరేణుక,అక్కినపల్లినాగమ్మ,సునీత,కావ్య,ప్రియాంక,ఉషా,త్రివేణి,జ్యోష్న,రమ ,పిల్లలు,పెద్దలు,భక్తులుతదితరులుపాల్గొన్నారు.

# విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలి

**-ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు**

**బచ్చన్నపేట సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**
విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరు సన్మా ర్గంలో నడవాలని బచ్చన్నపేట స్వర్ణకారుల సంఘం మండల నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం మండల నాయకులు మాట్లాడుతూ. సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని వారు తెలిపారు.కమ్మరి,వడ్ల, స్వర్ణకార,శిల్ప,కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేందుకు ఆయన చేసిన సేవల పట్ల విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని వారు.అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వెల్దుర్తి శ్రీనివాస్ చారి,వలబోజు భాస్కరాచారి, ఉప్పలోజు నరసింహచారి, మేడోజు యాదగిరి,మునిగంటి కృష్ణ,మునిగంటి,



ధర్మచారి, వలబోజు భాస్కరాచారి( కట్కూర్), మండలోజు కృష్ణమూర్తి, మండలోజు శ్రవణ్ కుమార్,ఐల్ల శ్రీకాంత్ చారి,వలబోజు సాయినాధాచారి, మండలోజు అమర్, తంగళ్ళపల్లి రమేష్, మునిగింటి భాస్కర్, వలబోజు సాంబయ్య చారి,ఉప్పలోజు సేన,ఉప్పలోజు అభిషేక్, నారోజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఏకపక్ష ధోరిణి వీడాలి

**-వర్గాలకు అతీతంగా కార్యకర్తలతో మమేకమవ్వాలి**
**-కొమ్మూరి పనితీరుపై అసహనం అసహనం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**
**-మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు గిద్దెల రమేష్**

**బచ్చన్నపేట సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**
డిసిసి జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఏకపక్ష దొరని వీడి కాంగ్రెస్ కార్యకర్తలతో మమేకం అవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్. అన్నారు మంగళవారం బచ్చన్నపేట లో ఆయన మాట్లాడుతూ, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు, జిల్లా ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తల అభ్యున్నతి కృషి చేయాలి కానీ, గ్రూపు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ, కార్యకర్తలను అయోమయానికిగురి చేస్తున్నారని,అందువలన జనగామలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, సొంత పార్టీ నేతలే కొమ్మురిప్రతాప్ రెడ్డిని విమర్శిస్తున్నారు అంటే అతని పనితీరుకు నిదర్శనమని,అన్నారు కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకుల సలహాల సూచనలు పాటించి,



అందరినీ కలుపుకుపోయి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.లేదంటే పార్టీ విచ్చిన్నమైతదని అన్నారు.

# ఈనాటి విద్యార్థులే రేపటి పౌరులు

**- ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పది మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ఈనాటి విద్యార్థులే రేపటి పౌరులని అలాగే విద్యలో చదువుకున్న వారందరు విద్యావంతులు ఉపాధ్యాయులు అవుతున్నారని,ఉపాధ్యాయ వృత్తి అంటే చాలా గొప్పదని మంత్రి సీతక్క అన్నారు.మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ములుగు జిల్లాలోని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమం ట్రస్మా ములుగు జిల్లా అధ్యక్షుడు పోశాల వీరమల్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు.ప్రతి ఒక్క విద్యార్థి రేపటి రోజున అన్ని రంగాల్లో ఉంటూ ఆ రంగంలో నిష్ణాతులు అవుతారని,ప్రభుత్వ ఉద్యోగులు అవుతారని అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు కూడా పూర్వ వైభవం తీసుకురావాలని ఉపాధ్యాయులు కోరగా ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రైవేట్ స్కూల్స్ కు శుభవార్త వినేలా కృషి చేస్తానని తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరంలో జరిగే పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ములుగు జిల్లా ఉత్తమ ఫలితాలు



సాధించి రాష్ట్రంలో ప్రధమ స్ధానంలో ములుగు జిల్లాగా ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి రాబోయే రోజులలో ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా విద్యను అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుండి ఉన్న ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు ఇచ్చి శాలువాలతో సన్మానించారు.అనంతరం మంత్రి సీతక్కను వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాద్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74వ జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు,మోడీ అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.ప్రపంచంలోని అన్ని దేశాలు భారత వైపు చూస్తున్నాయని,మోడీ కఠోర శ్రమతోనే సాధ్యమైందన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా యువమోర్చ కో కన్వీనర్ గంగుల రాజ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన వీరేందర్,మండల ఓబిసి మోర్చా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్,పెసరు గిరిబాబు, శ్రీధర్ రెడ్డి,బాబీ,అంజి, నాగరాజు,అభి,రాజేందర్, కొమ్మాలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గురిజాల పాఠశాలలో ప్రజా పాలన కార్యక్రమం



**నర్సంపేట/ప్రజాజ్యోతి :**
జడ్పీహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో ఈరోజు ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఈ చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఆతదనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీన మన తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది ప్రజా పాలనలోకి వచ్చిందని భారత యూనియన్ లో ఒక రాష్ట్రంగా చేరిందని వివరించారు, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా ప్రకటించిందని పేర్కొన్నారు. భావి భారత పౌరులైన విద్యార్థిని విద్యార్థులు చరిత్రను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని అప్పుడే భవిష్యత్తును నిర్ణయించగలిగే భావిభారత నాయకులుగా ఎదుగుతారని ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో ఏ చంద్రకళ మేడం బి రవి కుమార్ సార్ బి రవీందర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**టేకుమట్లసెప్టెంబర్ 17 ప్రజాజ్యోతిన్యూస్ :**
దేశ ప్రధాని నరేంద్రమోడీ 74 వ జన్మదిన వేడుకలను బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసిస్వీట్లుపండ్లుపంపిణీచేశారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూదేశాన్ని ప్రపంచస్థాయిలో మొదటిస్థానంలో నిలుపుతూఅభివృద్ధి పథంలోనడుపుతునిత్యందేశసేవేతనసేవగాభావించుకొనిదేశాన్నిఅభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి దేశప్రధాని నరేంద్ర మోడీమరెన్నో జన్మదినవేడుకలు జరుపుకోవాలని వారు అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య,గుర్రపు నాగరాజుగౌడ్,మండలసోషల్ మీడియాఇన్చార్జ్ చిలుక మహేందర్,చిలుక రమేష్,శ్రీపతి రవి, మంద వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు శ్రీపతి రవి, చిన్న కుమార్,మధు,రాకేష్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచలింగాల శివాలయానికి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ విరాళం.

– ప్రతిష్టాప మహోత్సవ కమిటీకి ఐదు లక్షలు విరాళం అందజేసిన చైర్మన్ వివేకానంద రెడ్డి.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) :**
పరకాల/ఆత్మకూర్ భారతదేశంలోనే అరుదైన పంచలింగాల శివాలయం పునర్నిర్మాణము పూర్తి చేసుకొని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ వివేకానంద రెడ్డి ఐదు లక్షల రూపాయలు విరాళం అందజేశారు. మంగళవారం ఆత్మకూరు పంచలింగాల శివాలయం కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, కమిటీ బృందం సభ్యులు సిరిపురం సంపత్, రేవూరి దేవేందర్ రెడ్డి, ఉప్పుల సుదర్శన్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డిని కలిశారు. నవంబర్ 6,7, 8 తేదీలలో పంచలింగాల శివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మూడు రోజులు మహా అన్నదాన ప్రసాద వితరణకు కావలసిన ఐదు లక్షల రూపాయల చెక్కును ఇనగాల చారిటబుల్ ట్రస్ట్,కమిటీ బృందానికి కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి సమక్షంలో వివేకానంద రెడ్డి అందజేశారు.

## ఘనంగా ప్రజాపాల దినోత్సవం.



**వెంకటాపురం సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీరాజయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ చేతుల మీదుగా జాతీయ జెండాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కొద్ది నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన సాగుతుందని అన్ని వర్గాల ప్రజలు హర్షాతి రేకాల వ్యక్తం చేస్తున్నారని అన్నారు.గత పాలనలో కుప్పకూలిన వ్యవస్థలను చక్కదిద్దుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోపార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్చిడెం.మోహన్ రావు, మాజీ జెడ్పిటిసి పాయం. రమణ.జిల్లా ఉపాధ్యక్షులు మన్యం.సునీల్ బాబు,చిడెం. శివ,కాల్వ.సుందర్ రావు,రమేష్,టాకయ్య, గుండమల్ల.కిరణ్,బిక్షపతి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జి.ఓ లేనిది చేసేదేలే అంటున్న జిల్లా బాస్...

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి) :**
జి.ఓ లేనిది చేసేదేలే అంటున్న జిల్లా బాస్....? అదే జి.ఓ ను ప్రామాణికంగా తీసుకుని జర్నలిస్ట్ లకు అక్రమంగా జారీ చేసిన అక్రెడిటేషన్ కార్డులను రద్దు పరచడంలో మాత్రం ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు.? అని అడుగుతున్నారు అక్రెడిటేషన్ కోసం కోర్టును ఆశ్రయించిన జర్నలిస్ట్ లు. కార్డులు ఇవ్వడానికి అడ్డొచ్చే జి.ఓ తీసేయడానికి కూడా అడ్డేనా...? అంటున్నారు మహబూబాబాద్ వర్కింగ్ జర్నలిస్ట్ లు.ప్రతి దానికి కమిటీని బాధ్యులను చేస్తూ చూపించడం తప్ప కమిటీ పై చర్యలు ఎందుకు లేవు....? అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్ కు బాధ్యతలు తెలియవా...? దానికి కూడా జి.ఓ కావాలా అంటున్నారు.ఇదిలా ఉండగా జర్నలిస్టులే కాదు జిల్లా యంత్రాంగం చేసే ప్రతి పనికి జీ.ఓ నే కావాలి అని అందరిని అడుగుతున్నాడట జిల్లా బాస్.. ఆ విషయంపై కలెక్టరేట్ ఉద్యోగులే మంగళవారం నాడు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా హాస్యాస్పదంగా మాట్లాడుకోవడం చర్చనీయాంశమైంది. సోమవారం గణపతి నిమజ్జన కార్యక్రమంకు కలెక్టర్ వస్తున్నారా అని ఎవరు అడిగితే జీవో లో ఉందా అని అడిగినట్లు రహస్య సమాచారం.ప్రతి పనికి జి. ఓ ఏంటి అంటూ కలెక్టరేట్ ఉద్యోగులు గుసగుసలాడుతూ ఆయన అసమర్థతపై మాట్లాడడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. నిజంగానే కలెక్టర్ జీవో లేనిదే ఏ పని చేయడా... అంటూ కొంతమంది చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇదిలా ఉంటే అసలు అక్రెడిటేషన్ కార్డుల మంజూరులో ఎందుకు అవకతవకలు జరిగాయని కొంతమంది సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుకుంటూ యూనియన్ లో ఉండి పెద్ద మనుషులుగా చలామణి అయ్యే కొంతమంది అక్రమార్కుల వల్లే ఇదంతా జరుగుతుందని దీనికి అప్పట్లో ఉన్న డిపిఆర్ఓ వత్తాసు పలికి అక్రెడిటేషన్ కార్డు స్పెల్లింగ్ కూడా రాని వారికి కార్డులు మంజూరు చేశారని హాస్యాస్పదంగా నవ్వుకోవడం కోసమెరుపు.

**ప్రక్షాళన దిశగా రిపోర్టర్ వ్యవస్థ రావాలి అంటున్న మహబూబాబాద్ వర్కింగ్ జర్నలిస్టులు**

సమాజ నిర్మాణంలో నాలుగు స్తంభాలలో పాత్రికేయ వ్యవస్థ చాలా ముఖ్యమైనది. అడ్మినిస్ట్రేషన్, రాజకీయ వ్యవస్థలు చాలా వరకు గాడి తప్పిన నేటి సమాజంలో అటు న్యాయ వ్యవస్థ మరోవైపు పాత్రికేయ వ్యవస్థ గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాత్రికేయులు చెబుతున్నారు. న్యాయ వ్యవస్థలో కూడా చిన్న చిన్న మార్పులు చేయవలసి ఉన్న...ఉదాహరణకు వందమంది దోషులు తప్పించుకున్న పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదు అన్న భారత రాజ్యాంగం వలన చాలా మంది న్యాయ వ్యవస్థ నుండి తప్పించుకుంటున్నారు. పాత్రికేయుల విషయంలో ఖచ్చితత్వం లేకపోతే సమాజ నిర్మాణం గాడి తప్పే పెనుప్రమాదం ఉంది అంటున్నారు.పాత్రికేయుల కనీస అర్హత అన్నది లేకపోవడం దేశంలో వార్తల సేకరణ (రిపోర్టింగ్) నాణ్యతపై ప్రభావం చూపుతోందని భారత ప్రెస్ కౌన్సిల్ (పిసిఐ) చైర్మన్ జస్టిస్ మార్కెండేయ కట్జూ పేర్కొన్నారు.పాత్రికేయుడిగా చేరేందుకు ఉండాల్సిన కనీస అర్హత పై అధ్యయనం చేసి సిఫార్సు చేసేందుకు ఈ మేరకు ఆయన ఓ కమిటీని ఏర్పాటు చేశారు.“న్యాయ వాద వృత్తిలోకి ప్రవేశించాలంటే ఎల్ ఎల్ బి డిగ్రీ అవసరం.బార్ కౌన్సిల్ లో నమోదు చేయించుకోవాలి. వైద్య వృత్తిలోకి ప్రవేశించాలంటే ఎంబిబిఎస్ డిగ్రీ అవసరం.వైద్య మండలి వద్ద నమోదు చేసుకోవాలి (ఎంసీఏ




సర్టిఫికేషన్). ఉపాధ్యాయుడిగా చేరాలంటే ఉపాధ్యాయ శిక్షణ,డిగ్రీ ఉండాలి.ఇతర రంగాలకు ఇలాగే అర్హతలు ఉన్నాయి.ఇప్పటి వరకు పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించాలంటే మాత్రం ఎలాంటి అర్హత లేదని వివరించారు.అందువల్ల చాలా మంది అసంపూర్ణ, కొద్దీ పాటి శిక్షణతో పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశిస్తున్నారు.దీని వల్ల ప్రతికూల ఫలితాలు వస్తున్నాయి.ఇటు వంటి శిక్షణ పొందని పాత్రికేయులు ఉన్నత ప్రమాణాలు పాటించడం లేదని అభిప్రాయపడ్డారు.మీడియా ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుందని ఈ రంగానికి సంబందించి కనీస అర్హతను చట్ట ప్రకారం సూచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.తను నియమించిన కమిటీ అన్ని కోణాల్లో అధ్యయనం చేసి పాత్రికేయ వృత్తిలో ప్రవేశించాలనుకునే వ్యక్తికి ఉండాల్సిన అర్హతలను సూచిస్తూ.. త్వరలో నివేదికను సమర్పిస్తుందని వెల్లడించారు.అసంపూర్ణ అనుభవం కలిగిన వారి వల్ల నాణ్యత ప్రమాణాలు ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు ముప్పు వాటిల్లుతుందని భారత ప్రెస్ కౌన్సిల్ (పిసిఐ) చైర్మన్ జస్టిస్ మార్కెండేయ కట్జూ చేసిన ప్రతిపాదన వల్ల నాణ్యత ప్రమాణాలు కలిగిన జర్నలిస్టులకు మంచి చేకూరే అవకాశం ఉందని, ఈ నివేదిక ద్వారా వచ్చిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ జర్నలిస్టులకు ప్రభుత్వం తరఫున ఇచ్చి అక్రిడేషన్ కార్డు విషయంలోనూ తగు జాగ్రత్తలు పాటించి సంబంధిత సంస్థ ద్వారా కాకుండా నాణ్యత ప్రమాణాలు కలిగిన జర్నలిస్టులకు అక్రిడేషన్ అవకాశాలు కల్పించాలని అక్రిడేషన్ కార్డు సంస్థల ద్వారా ఇవ్వడంతో ప్రమాణాలు లేని వారు ఆ కార్డును కొనుగోలు చేస్తున్నారని దానివల్ల మీడియా రంగం దెబ్బతింటుందని వర్కింగ్ జర్నలిస్టులు తెలిపారు. రానున్న కాలంలోనైనా ఈ అక్రెడిటేషన్ కార్డుల సమస్య సాధ్యపడుతుందా...? అంటూనే అక్రెడిటేషన్ కమిటీలోకి వచ్చే సభ్యులను ఎవరు ఏ కోణంలో తీసుకుంటారో అని మరలా వారికి వారే అనుకోవడం చూస్తే ఈ సమస్య సాధ్య అసాధ్యాలపై మరలా ప్రశ్న ఉత్పన్నమవుతుంది. కొత్త ప్రభుత్వం వస్తూనే తాజాగా హైదరాబాదులో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే రోజున జర్నలిస్టులు అంటే ఎవరో మీరే తెలియజేయాలి అనడం వెనుక పలు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు జర్నలిస్ట్ లు. అసలు జర్నలిజం అంటే ఏమిటి...? ఒక గ్రూపులో వేసిన వార్తను కాపీ చేసి న్యూస్ పంపడమే జర్నలిస్టు పనినా....? అలాంటి వారందరినీ జర్నలిస్టులు అంటే వాట్సాప్ లో ఇంకా ఇతర సోషల్ మీడియాలో వార్తలు పంపే ప్రతివారు జర్నలిస్టులే కదా....? ఈ విషయంపై కొత్త ప్రభుత్వం కొత్త కమిటీలు ఏ విధంగా ఆలోచించి ఎలా కార్డులు మంజూరు చేస్తారో వేచి చూడాల్సిందే అంటున్నారు కొంతమంది సీనియర్ జర్నలిస్టులు..

# ములుగు జిల్లాలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

– త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి,పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర, జిల్లా ఎస్పీ శబరీష్,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి సంపత్ రావు, ఆర్డీఓ సత్యాపాల్ రెడ్డి,పుర ప్రముఖులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది,ప్రజలు,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణా విమోచన దినోత్సవ శుభాకాంక్షలు

జనగామ జిల్లా సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ):-

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ ఈరోజు బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు రంగు మురళి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు నాయక్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ . హైదరాబాద్ ప్రజానీకానికి నిరంకుశ నిజాం పాలన నుంచి ఆపరేషన్ పోలో విముక్తినిచ్చింది. హైదరాబాద్ సంస్థానాన్ని స్వంత జాగీరుగా భావించి... ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా సంస్థానాన్ని పాకిస్థాన్‌లో కలపడమో లేదా స్వతంత్ర దేశంగానో ఉంచుకోవాలనుకున్న నిజాం కలల్ని నాటి ఉపప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ వ్యూహాత్మక ఆపరేషన్ పోలో కల్లలు చేసింది. తన కలలను నెరవేర్చుకునేందుకు ఆధారంగా భావించిన పాక్ సృష్టికర్త మహమ్మద్ అలీ జిన్నా మరణంతో నిజాం రాజు కుదేలైపోయాడు. జిన్నా మరణానికి హైదరాబాదులో సంతాపదినాలు సైతం ప్రకటించాడు. మక్కా మసీదులో నమాజ-ఎ- జనాజా పేరిట సంతాప ప్రార్థనలు కూడా నిర్వహించాడు. ఆ తర్వాత తన ప్రయివేటు సైన్యమైన రజాకార్ల ద్వారా హిందువులను అణచివేసి హైదరాబాద్ సంస్థానాన్ని ముస్లిం రాజ్యంగా మార్చుకోవాలని నిజాం విశ్వప్రయత్నమే చేశాడు. పాకిస్థాన్‌కు ఏకంగా 20 కోట్ల రుణం కూడా ఇచ్చాడు.కానీ, ఆనాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్ చొరవతో నిజాం నిరంకుశత్వాన్ని, రజాకార్ల దుశ్చర్యలను అరికట్టడానికి భారత సైన్యం సెప్టెంబర్ 13న నిజాం రాజ్యంలో ప్రవేశించింది.ఈ సైనిక చర్యకు "ఆపరేషన్ పోలో" అని పేరు పెట్టారు. పూనా సైనికాధికారి మహారాజా రాజేంద్ర సింగ్ ఆపరేషన్ పోలో బాధ్యతలు చేపట్టారు. ఔరంగాబాద్ నుంచి హైదరాబాద్ వైపు భారత సైనిక దళాలు కదిలాయి. అలాగే విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారిపై గూరా? రెజిమెంట్ హైదరాబాద్ వైపు కదిలింది. ఈ రెజిమెంటును కోదాడ వద్ద ఎదుర్కొందామని రజాకార్లు ప్రయత్నించినా గూరా?ల ముందు నిలబడలేక అరగంటలోనే తోకముడిచారు. భారత వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు కూడా కదిలాయి. బీదర్ విమానాశ్రయంపై బాంబుల వర్షం కురిపించాయి. హైదరాబాద్, వరంగల్ మధ్య విమానాలు దిగాయి.ఇక మరోవైపు జయంత్ నాథ్ చౌధరి నేతృత్వంలో సైనిక బలగాలు నల దుర్గం, తుల్జాపూర్, ఉమర్ గావ్, ఉమల్ వాడీ, అల్టాపూర్‌ల మీదుగా నిజాం రాజ్యంలో అడుగుపెట్టాయి. హైదరాబాద్‌ను నిజాం ఉక్కు పిడికిలి నుంచి విముక్తం చేసేందుకు జనరల్ చౌధరి సేనలు ముందుకు కదిలాయి. సెప్టెంబర్ 14, 1948 నాటికి భారత సేనలు దౌలతాబాద్, జల్నా, పర్బనీ, మాణిక్ ఖేడ్, కన్నెగావ్‌లను విముక్తం చేశాయి. రజాకార్ రక్కసి మూకల నాయకుడు కాశిం రజ్వీ



స్వస్థలమైన లాతూర్, ఔరంగాబాద్, షోలాపూర్‌లలో కూడా నిజాం సేనలు తోక ముడిచాయి. సూర్యాపేటలో కొంత ప్రతిఘటన ఎదురైనప్పటికీ భారత సేనలు అక్కడ కూడా నిజాం సేనల్ని పూర్తిగా మట్టి కరిపించాయి.భారత సైన్యానికి ఎక్కడ చూసినా ప్రజలు స్వాగతం పలుకుతూ జేజే కారాలు పలికారు. సెప్టెంబర్ 17, 1948 నాటికి భారత సైన్యం హైదరాబాద్‌ను చుట్టుముట్టింది. అదే రోజు సాయంత్రం నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ యుద్ధ విరమణ చేస్తున్నట్లు ప్రకటన చేశాడు. సెప్టెంబర్ 18వ తేదీ సాయంత్రానికి నిజాం సైన్యాధిపతి మేజర్ జనరల్ సయ్యద్ అహ్మద్ ఎల్ ఇద్రూస్ లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. బొల్లారంలో భారత సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకునేందుకు నిజాం ఫర్మానా ఇచ్చాడు. స్వామి రామానంద తీర్థను విడుదల చేశాడు.రజాకార్ రాక్షసి మూకల ద్వారా అరాచకాలు చేయించిన కాశిం రజ్వీ చివరి వరకూ హిందువులపై దాడులకు వ్యూహాలు రచిస్తూనే ఉన్నాడు. చివరికి కథ ముగిసిందని తెలుసుకుని జనం తనని కొట్టి చంపకుండా తెలివిగా లొంగిపోయాడు. అతడు చేసిన హత్యలు, దోపిడీలు, అత్యాచారాలకు ఏడేళ్ల కఠిన కారాగారశిక్ష పడింది.ఆ శిక్ష అనుభవించిన తర్వాత తనకు ఇష్టమైన పాకిస్థాన్‌కి వెళ్లిపోయాడు. తర్వాత హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్‌కు స్వాగతం చెప్పడానికి స్వయంగా నిజాం వెళ్లాడు. వంగి సలాములు చేస్తూ తన విధేయతను తెలుపుకున్నాడు.ఆ విధంగా ఆపరేషన్ పోలో విజయవంతమై భారతమాత కంఠంలో భాగ్యనగర ముత్యాల దండను వేసింది.అనంతరం ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్ మూర్తి జిల్లా కార్యదర్శి భైరవని ఆంజనేయులు, మండల కార్యదర్శి మెతుకు సిద్దులు, దళిత మూర్చ మండల అధ్యక్షులు బుచ్చల కొమురెల్లి, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు, జంగిటి నాగేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు అవినాష్, బిసి మూర్చ మండల అధ్యక్షులు రామగుండం యాదగిరి , బిజెపి సీనియర్ నాయకులు గోపాలచారి, శంకరయ్య నరసింహా భూత అధ్యక్షులు పాతూరి నారాయణరెడ్డి గంగం గాల్ రెడ్డి వైద్యం సుధాకర్ శివకృష్ణమూర్తి భూక్య శ్రీనివాస్

## డిపిఆర్ఓ పై జర్నలిస్టుల ఆగ్రహం కలెక్టర్ కు ఫిర్యాదు



జనగామ జిల్లా సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ):-

జనగామ జిల్లా పౌర సంబంధాల అధికారి పల్లవి , సహాయ అధికారి శ్రీనివాస్ లు జర్నలిస్టులకు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని విలేకరులకు సకాలంలో అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా జర్నలిస్టులకు ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో సముచిత గౌరవం లేకుండా జిల్లా పౌర సంబంధాల అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాగా, వారిపై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరారు. కలెక్టర్ స్పందించి పాత్రికేయులకు నచ్చజెప్పి జిల్లా పౌర సంబంధాల అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జర్నలిస్ట్ లకు హామీ ఇచ్చారు. దీంతో వారు శాంతించారు.

## పిఆర్టియుటిఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా నూకల గీత



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి) :

అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జాతీయ స్థాయి కౌన్సిల్ సమావేశం లక్నో లో జరిగింది ఏఐఎఫ్టీవో జాతీయ ఉపాధ్యక్షులుగా తెలంగాణ నుండి మహబూబాబాద్ కి చెందిన శ్రీమతి నూకల గీత పిఆర్టియుటిఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షులు ఎన్నిక కావడం జరిగింది.ఈ సమావేశంలో యూనిఫైడ్ పెన్షన్ సర్వీస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం కార్యాచరణ తీర్మానించడం జరిగింది. ఏఐఎఫ్టీవో జాతీయ ఉపాధ్యక్షులు గా ఎన్నికైన శ్రీమతి నూకలగీత కి జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ , జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు వెంకటరెడ్డి మండల ప్రధాన కార్యదర్శిభూక్య రాంజీ నాయక్ అభినందనలు తెలిపారు.

## మంత్రి కాన్వాయిని అడ్డగించిన గిరిజన రైతులు

– సాగునీళ్లు అందించాలని కోరి నమాజీ సర్పంచ్.

వెంకటాపురం సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలెంవాగు ప్రాజెక్ట్ సాగు నీరు బర్లగూడెం గ్రామపంచాయతీ లోని గిరిజన రైతులకు రావడం లేదని ఎన్నో ఏళ్లుగా రైతులు ఆందోళన చెందున్నారు.ఈ ఏడాది కూడా ఇప్పటి వరకు నీళ్లు రాకపోవడంతో గిరిజన, గిరిజనేతర రైతులు వేసిన పంటలు ఎండి పోతాయేమో అనే భయంతో మనోవేదనకు గురి అవుతున్నారని మాజీ సర్పంచి కొర్స.నర్సింహా మూర్తి రాష్ట్ర శిశు సంక్షేమ శాఖా, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి దనసరి అనసూయ(సీతక్క)కు తెలిపారు.మంగళవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి వెంకటాపురం మండలాన్ని సందర్భించి సమస్యలు తెలుసుకునేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచి కొర్స.నర్సింహా మూర్తి రైతులతో కలిసి తిరుగు ప్రయాణంలో ఉన్న మంత్రి కాన్వాయిని సుమారు వందమంది రైతులు ఆరుగుంటపల్లి వద్దఆపి సాగు నీటి సమస్య గురించి వివరించడం జరిగింది.ఎన్నో ఏళ్లుగా పాలెంవాగు ప్రాజెక్ట్ సాగు నీళ్ళకు బర్లగూడెం గ్రామపంచాయతీ రైతులు నోచుకోవడం లేదని మంత్రికి వివరించారు.జెల్లా కాలని ఆరుగుంటపల్లి మధ్య ప్రధాన రహదారి మీద బ్రిడ్జి కట్టక పోవడం కారణంగానే సాగు నీళ్ళు రావడం లేదని తెలిపారు.సంబంధిత ప్రాజెక్ట్ అధికారులను అడిగితే బ్రిడ్జి మంజూరు అయిందని కానీ గుత్తే దారు ముందుకు రావడం లేదని చెప్తున్నారని అన్నారు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు



ప్రధాన కాలువ అనేక చోట్ల గండ్లు పడిందని అన్నారు.గత ఏడాది కూడా ప్రాజెక్ట్ నీళ్ళు రాక సుమారు నాలుగు వేల ఎకరాల వరి, మొక్కజొన్న,మిర్చి పంటలు ఎండి పోయి రైతులు తీవ్రంగా నష్ట పోయినట్లు నర్సింహా మూర్తి మంత్రికి తెలిపారు. సాగు నీళ్ళు సకాలంలో అందివ్వక పోతే ఈ ఏడాది కూడా రైతులు నష్ట పోతారని అన్నారు.ప్రధాన రోడ్డు పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైతులు కోరారు.అందుకు రాష్ట్ర మంత్రి అనసూయ స్పందిస్తూ సంబంధిత అధికారులను ఆదేశించి సాగు నీళ్ళ సకాలంలో అందేలా చూస్తా అని రైతులకు హామీ ఇచ్చారు.రైతులు ఎటువంటి ఆందోళన చెంద వద్దని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కుంజ.పాపారావు, ఇర్ప.బాబు,నారాయణ,సమ్మయ్య,సుధాకర్,బజారుతదితరులుపాల్గొన్నారు